అండగా ఉన్నా.. అభివృద్ధి చేశా

- మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి
- మోసకారి కాంగ్రెస్‌ను ఓడించాలి.. మత్తోన్మాద బీజేపీని బొందపెట్టాలి
- బీఆర్ఎస్ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి
- ఆత్మకూరు(ఎం) మండలంలో ఎన్నికల ప్రచారం

సర్వేపల్లిలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

ఆత్మకూరు(ఎం), నవంబర్ 14 : 2014 నుంచి నేటి వరకు ఆలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజలందరికి అందుబాటులో ఉండి అండగా నిలిచానని.. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేశానని.. మరోసారి అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని రాయిపల్లి, సర్వేపల్లి, తిమ్మాపురం, కామునిగూడెం, మొరిపిరాల, కాల్వపల్లి, సింగారం, మోదుగుకుంట, చిన్నగూడెం, ఆత్మకూరు(ఎం)లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో ఆత్మకూరు(ఎం) మండలం అన్ని రంగాల్లో వెనుకబడిపోయిందని.. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ సహకారంతో అధిక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసుకున్నామని తెలిపారు. ఆలేరు నియోజకవర్గంలో 2014కు ముందు 27వేల ఎకరాలు మాత్రమే సాగు కాగా.. నేడు 2లక్షల 16వేల ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారని తెలిపారు. మండలానికి సాగు నీరును అందించడానికి నిర్మించిన పునాదిగాని కాల్వ ద్వారా గోదావరి జలాలు అందిస్తామన్నారు. మూడోసారి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ఓడించి 24గంటల ఉచిత కరెంట్‌ను అందిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలతో పాటు ఎన్నికల మ్యానిపేస్టోను బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలని సూచించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సుధగాని హరిశంకర్‌గౌడ్ మాట్లాడుతూ ఆలేరు ఎమ్మెల్యేగా గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలను తెలంగాణ ప్రజలు తిరస్కరిస్తున్నారని సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలందరూ స్వాగతిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఎల్‌డీఏ చైర్మన్ మోతె పిచ్చిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్, సెక్రటరీ జనరల్ పంజాల వెంకటేశ్‌గౌడ్, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, జిల్లా డైరెక్టర్లు కొరె భిక్షపతి, బీసు ధనలక్ష్మి, కేహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్‌రెడ్డి, ఎంపీటీసీలు యాస కవిత, సత్యనారాయణ, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు రమేశ్‌గౌడ్, సర్పంచ్‌లు సుమతి, ఎల్లయ్య, తిరుమల్‌రెడ్డి, నాయకులు అరుణ, శంతన్‌రాజు, నాగరాజు, అజీమ్‌మొద్దీన్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రాయిపల్లిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రజలు

వివిధ పార్టీల నాయకులను గులాబీ కండువాకప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట, నవంబర్ 14 : బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని, సీఎం కేసీఆర్‌కు మద్దతు పలికేందుకు ముదిరాజ్‌లు, బేడ బుడగ జంగాలు, యాదవ్, కురుమ, గౌడ్ల కులస్తులు తరలివస్తున్నారని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం యాదగిరిగుట్టలో బొమ్మలరామారం మండలంలోని మర్యాలకు చెందిన 100 మంది కాంగ్రెస్ నాయకులు, ఆలేరు పట్టణంలోని బుడగ జంగాల కాలనీకి చెందిన 100 మంది, ఆలేరు మండలంలోని కొలనుపాకకు చెందిన 100 మంది ముదిరాజ్‌లు, యాదగిరిగుట్ట మండలంలోని కంఠంగూడేనికి చెందిన 50 మంది కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బొమ్మలరామారం మండలం నుంచి 100 మంది కాంగ్రెస్ నాయకులు, రాజాపేట మండల కేంద్రం నుంచి 100 మంది కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల కాలంలో ఆలేరు నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామన్నారు. ఒక్కసారి అభివృద్ధిని చూసి ఆలోచన చేసి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు.

వ్యాపార కేంద్రంగా కాంగ్రెస్ పార్టీ

- బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు స్వామియాదవ్

కొలనుపాకలో మాట్లాడుతున్న బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు స్వామియాదవ్

ఆలేరు రూరల్, నవంబర్ 14 : ఎమ్మెల్యే టికెట్లను కోట్ల రూపాయలకు అమ్ముకొని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని వ్యాపార కేంద్రంగా మార్చాడని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తొట్ల స్వామియాదవ్ అన్నారు. మంగళవారం మండలంలోని కొలనుపాకలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిజాయితీతో పార్టీ కోసం పనిచేసిన నాయకులకు అవకాశం ఇవ్వకుండా దొడ్డిదారిన కోట్ల రూపాయలు తీసుకున్న అర్హులైన వారికి రేవంత్‌రెడ్డి అన్యాయం చేశారని విమర్శించారు. ఆరు గ్యారెంటీలపై కూడా ప్రజలకు విశ్వాసం లేదని తెలిపారు. పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లు కాంగ్రెస్ వ్యవహారం మారిందన్నారు. బీసీలను వేరు చేసి ఓట్లను చీల్చాలని కాంగ్రెస్ కుట్రలు చేస్తుందన్నారు. పీసీసీ అధ్యక్ష పదవిని 50కోట్లతో కొనుకున్న రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ గురించి మాట్లాడే నైతిక హక్కు ఎక్కడిది అని ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ నాయకులు పరిదె సంతోష్, భానుచందర్, మల్లేశ్, నరేశ్, భాస్కర్, మహేశ్, సంపత్ పాల్గొన్నారు.

ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

మోటకొండూర్, నవంబర్ 14 : బీఆర్ఎస్ పార్టీ చేసే అభివృద్ధి కావాలో... కాంగ్రెస్ పార్టీ పెట్టె కష్టాలు కావాలో ప్రజలు ఆలోచన చేసి ఓటు వేయాలని ఆలేరు బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్‌తోనే సబ్బండ వర్గాలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని చాడ మధిర గ్రామమైన పిట్టలగూడెంలో ఎన్నిక ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొట్ల యాదయ్య, సర్పంచ్ మల్గ ఎట్టమ్మ, నాయకులు దూదిపాల రవీందర్‌రెడ్డి, మల్గ సిద్ధులు, శ్రీధర్‌రెడ్డి, మల్లేశ్‌యాదవ్, నరేశ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కష్టాలు తప్పవు : మల్లేశ్‌గౌడ్

మోటకొండూర్, నవంబర్ 14 : కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కష్టాలు తప్పవని వైస్ ఎంపీపీ ఇల్లెందుల మల్లేశ్‌గౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని మాటూరులో బీఆర్ఎస్ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ పథకాల అమలు తీరును దృష్టిలో పెట్టుకొని ప్రజలు బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. సీఎం కేసీఆర్ బలపరిచిన బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి, అభివృద్ధికి, సంక్షేమానికి బాటలు వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పోతిరెడ్డి స్కైలాబ్‌రెడ్డి, శ్రీనివాస్ ఉన్నారు.

ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

- ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు హరినాథ్

సమావేశంలో మాట్లాడుతున్న హరినాథ్

యాదగిరిగుట్ట, నవంబర్ 14 : ఈ నెల 17న యాదగిరిగుట్టలో నిర్వహించే ముదిరాజ్‌ల నియోజకవర్గస్థాయి ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు కోల్పుల హరినాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె పాటి బాలయ్య కోరారు. మంగళవారం యాదగిరిగుట్టలో ముదిరాజ్ సంఘం మండలాధ్యక్షులు, కార్యదర్శులు, జిల్లా నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ ముదిరాజ్, రాష్ట్ర మత్స్యశాఖ ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీను, ఎన్‌డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు. ముదిరాజ్‌లు సమ్మేళనంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండలాధ్యక్షులు రాగుల బలరాంముదిరాజ్, ఇండ్ల వెంకటేశ్, పల్లెపాటి మాదవులు, శంకర్, గజం ఉప్పలయ్య, కనకరాజు, నాగారం రమేశ్, ఇక్కుర్తి భిక్షపతి, శివరాములు, వాకిటి కృష్ణ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★Iconic Infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవేలలో. 9154102338.
NT-320528

CHANGE OF NAME
★I, VIJAYAMMA, W/o. Rama Krishna Naik Guguloth. H.No. 5-73, Kappala Kunta Thanda (V), Mellacheruvu (M), Suryapet Dt., T.S. Have Changed My Name to Gugulothu Kowsalya For all Future Purposes.
NT-314957

WANTED
★రామప్ప గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ ఆంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: సల్లగొండ.
సల్లగొండ: 9182777626 | సల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | తొలుపునూరి: 9182777638